రైతు సదస్సు పోస్టర్ విడుదల

పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల, అక్టోబర్ 22 : జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఈనెల 26వ తేదీన నిర్వహించే రైతు సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో గద్వాల రైతు సేవాసమితి ఆధ్వర్యంలో రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో రైతులకు నూతన వంగడాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సోమనాద్రి విద్యాసంస్థల అధినేతలు భాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, భాస్కర్, రామన్‌గౌడ్, బాబర్, సుదర్శన్ రెడ్డి, బహుదూర్‌రెడ్డి, చక్రధర్‌రావు, రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేస్తే చర్యలు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 22 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ కలెక్టర్ నగేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 12, 32లో కొత్తగా వెంచర్ వేయడానికి దరఖాస్తు రాగా ఆ భూమిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములేనా కాదా.. అనే దానిపై ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంచర్లు వేసేందుకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, నిబంధనల ప్రకారమే వెంచర్లు వేయాలని సూచించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

తపస్ ఆధ్వర్యంలో నిరసన

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

పెద్దమందడి, అక్టోబర్ 22 : రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఐదుడీఏలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని బలిజపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో తపస్ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వరప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ 20 22 జూలై నుంచి జూలై 2024 వరకు 5 డీఏలను ప్రభుత్వం చెల్లించలేదని, ప్రభుత్వం పెండింగ్‌లో మూడు డీఏలను పెంచడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్‌లో ఉంచడం బాధాకరమన్నారు. ఆర్థిక పరమైన బిల్లలను వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో తపస్ సంఘం నేతలు, ఉపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, సునీత, నళిని, చంద్రశేఖర్, సురేందర్, పి.కవిత, గోవిందు, శేఖర్, కురుమయ్య, రమేశ్‌చారి, మల్లేశ్, నిరంజన్‌గౌడ్, బాలరాజు, వసంత, సత్యనారాయణ, పాటేల్, అనిల్‌కుమార్, జయంతి, అర్జున్, అలీ పాల్గొన్నారు.

గడ్డి విత్తనాల ప్యాకెట్లు పంపిణీ

వడ్డేపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని జూలేకల్‌లో మంగళవారం పశువైద్యాధికారి పుష్పలత ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఏరియా అసిస్టెంట్ డైరెక్టర్ రమేశ్ హాజరుకాగా 30 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి 148 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అదేవిధంగా రైతులకు గడ్డివిత్తనాల ప్యాకెట్లు కూడా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శంకరయ్య, వరలక్ష్మి, సిబ్బంది వరప్రసాద్, బుచ్చమ్మ, కార్తీక్, పాలాగ, కృష్ణ తోపాటు గోపాలమిత్రలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

యజమాన్య పద్ధతులపై అవగాహన

మల్దకల్, అక్టోబర్ 22 : యాసంగిలో రైతులు వేసే వరి పంటసాగుపై శాస్త్రవేత్తలు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయాధికారులు రైతులకు దృశ్య శ్రావణం ద్వారా వరి పంటలతోపాటు వివిధ రకాల పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దామోదర్ రాజు, వీరన్న, ఏవో రాజశేఖర్ ఉన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 22 : తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం వనపర్తి మున్సిపల్ కార్మికులు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికులకు తొమ్మిది నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించలేదన్నారు. అనంతరం కమిషనర్ పూర్ణ చందర్‌తో చర్చలు జరిపి రెండు నెలల వేతనాలు అకౌంట్‌ల్లో వేయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

అర్చకులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

పెబ్బేరు, అక్టోబర్ 22 : ఆలయాల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులకు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు పీవీ లక్ష్మీకాంతాచార్యులు కోరారు. మంగళవారం పెబ్బేరు మండలం రామమ్మపేటలో 'మన ఊరు-మన గుడి మన అర్చకుడు' కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని అర్చకులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నందున హెల్త్ కార్డులు ఇవ్వాలని, వారు పనిచేసే ఆలయాల సమీపంలోనే ఇండ్లు కట్టించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, బాలలింగయ్య, విరాటాచార్యులు, శ్రీహరిచారి పాల్గొన్నారు.

సొంత గ్రామానికి సేవ చేయడం అదృష్టం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

గోపాల్‌పేట, అక్టోబర్ 22 : సొంత ఊరికి సేవ చేసే అదృష్టం రావడం పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మండలంలోని బుద్దారంలో సోమవారం రాత్రి విశ్వవాణి గ్రామాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ రత్న అవార్డుల బహుకరణోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అవార్డులకు ఎంపికైన వారిని ఆయన శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఐక్యతతో గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న విశ్వవాణి గ్రామాభివృద్ధి సంఘం సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో విశ్వవాణి యువజన సంఘం సభ్యులు, కమటం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్, తెలంగాణ రాష్ట్ర ఇండియన్ ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ జితేందర్‌గౌడ్, ఫార్మర్ ఆర్ఐవో తూడి హనుమంత్‌రెడ్డి, రమేశ్‌బాబు, సత్యశీలా రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **RAGHAVULU** S/o **MADHAVULU,** (Old Name) R/o H.No:4-100/9/C/2, Pochamma temple colony, Yenugonda, Mahabubnagar Town and Dist.T.G., Changed my name as **VADLA RAGHAVA CHARY** S/o **MADHAVULU**. (New Name)..

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నెట్టెంపాడ్ ఆయకట్టుకు సాగునీళ్లివ్వాలి

అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 22 : నెట్టెంపాడ్ ప్రాజెక్టు పరిధిలోని పెండింగ్ పనులు పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందించాలని కలెక్టర్ సంతోష్ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నీటిపారుదల, రెవెన్యూ అధికారులతో భూసేకరణ పనులపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెట్టెంపాడ్ ఎత్తిపోతల పథకం పరిధిలోని 99, 100 ప్యాకేజీల కింద 488 ఎకరాలకు సంబంధించిన భూసేకరణ పనులను పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూసేకరణ పనుల పురోగతిపై నెల రోజుల తర్వాత తిరిగి సమీక్షించడం జరుగుతుందన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, తాసీల్దార్లు మల్లికార్జున్, వెంకట్రావు, డీఈలు, ఏఈలు, సర్వేయర్లు ఉన్నారు.

గ్రామాల్లో ట్రైనీ ఐపీఎస్, ఐఏఎస్‌ల పర్యటన

మల్దకల్ : పెద్దతండాలో పర్యటిస్తున్న ట్రైనీ ఐపీఎస్‌లు

మల్దకల్/ధరూరు/గద్వాల(ఉండవెల్లి), అక్టోబర్ 22 : మండలంలోని పెద్దతండాలో మంగళవారం ఆరుగురు ట్రైనీ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు పర్యటించారు. మొదటి రోజు గ్రామంలో పర్యటించి గ్రామస్తులను కలిసి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్లు నిర్మాణాలు, ప్రభుత్వం నుంచి అందే పథకాల గురించి చర్చించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పర్యటించి విద్యా బోధన, మధ్యాహ్నం భోజనం ఎలా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా ధరూరు మండలం ఉప్పేరు గ్రామంలో మంగళవారం ట్రైనీ ఐఏఎస్‌లు పర్యటించి గ్రామీణ వ్యవస్థపై అధ్యయనం చేశారు. వారు గ్రామంలోని పాఠశాలలు, రైతువేదిక, వసతిగృహం, అంగన్‌వాడీ సెంటర్, పీహెచ్‌సీను సందర్శించారు. ఉండవెల్లి మండలం బస్వాపురం గ్రామానికి ట్రైనింగ్‌లో భాగంగా వచ్చిన సివిల్ సర్వీస్ అధికారులు లోకేశ్‌కుమార్(ఐఎస్ఎస్), రామకృష్ణ శరణ్(ఐపీఎస్), ప్రతీక్ గెహ్లాట్(ఐపీఎస్), అతుల్‌కుమార్‌సింగ్ జీఎల్(ఐఆర్ఎస్ ఐటీ), హిమాన్షు త్యాగి ఏజీఎల్(ఐఎఫ్‌వోఎస్) మొదటిరోజు ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ, పంచాయతీ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజన వసతి, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, బాలింతలకు ఇచ్చే పౌష్టికాహారంతో వారి విధులకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ మ్యాప్‌ను వేయించి ప్రజలను వివరాలు సేకరించారు. అనంతరం తాసీల్దార్ హరికృష్ణను కలిసి కార్యాలయంలో ఉద్యోగుల విధులు, ప్రభుత్వ పథకాల అమలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయారెడ్డి, ఎంపీవో కృష్ణమోహన్, తాసీల్దార్, ఏపీఎం, ఏపీవో, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

గట్టు, అక్టోబర్ 22 : గట్టు మండలంలో ఉపాధిహామీ పనుల తనిఖీ కొనసాగుతున్నది. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు కొనసాగిన 339 పనులకు సంబంధించి రూ.2.67కోట్ల వ్యయం చేసిన పనుల తనిఖీని చేపడుతున్నారు. కాగా వీఎస్ఏలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. తనిఖీ పూర్తయిన తరువాత గ్రామసభలను నిర్వహించి.. ఈనెల 29వ తేదీన గట్టులో సామాజిక తనిఖీ నిర్వహించి ప్రజావేదిక ద్వారా నివేదికను వెల్లడించనున్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

పెబ్బేరు, అక్టోబర్ 22 : పెబ్బేరు మండలానికి చెందిన దివ్యాంగులకు అలిన్ సంస్థ సమకూర్చిన ట్రై సైకిళ్లను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమోదిని, వైస్‌చైర్మన్ విజయవర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అక్కి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్‌సాగర్, సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

వైద్యసేవలు అందించాలి

గద్వాలటౌన్, అక్టోబర్ 22 : గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్దప్ప అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఎన్‌సీడీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సీహెచ్‌వో అబ్దుల్ వసీ, వైద్యులు పాల్గొన్నారు.

కళాశాలను ఏర్పాటు చేయాలి

గద్వాలటౌన్, అక్టోబర్ 22 : శాంతినగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య కోరారు. అందుకు సంబంధించిన వినతిపత్రాన్ని మంగళవారం ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయన వెంట మాధవ్, గోపాల్ ఉన్నారు.

అధికారుల చేతివాటం!

- రూ.3.08 కోట్ల పరిహారం కాజేసిన వైనం
- న్యాయాధికారి విచారణలో వెల్లడైన నిజం

గద్వాల అర్బన్, అక్టోబర్ 22 : బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాల్సిన కోర్టు అధికారులే అవినీతికి పాల్పడిన సంఘటన గద్వాల కోర్టులో చోటు చేసుకున్నది. వ్యవహారం అంతా ఓ న్యాయ అధికారి విచారణలో ఆలస్యంగా బయటపడింది. వివరాల్లోకి వెళితే.. నెట్టెంపాడు ఎత్తిపోతలతోపాటు జూరాల హైడల్ ప్రాజెక్ట్‌లో భూములు కోల్పోయిన బాధితుల పేరుపై కొందరు కోర్టు అధికారులు, న్యాయవాదులు పరిహారాన్ని మరోసారి క్లెయిం చేసేందుకు ప్రయత్నించారు. పరిహారం తీసుకునే బాధితులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టే సమయంలో ఓ న్యాయాధికారి అనుమానం వ్యక్తం చేశారు. దీంతో సమగ్ర విచారణకు ఆదేశించగా.. వివరాలు సేకరించారు. 2016 నుంచి 2021 వరకు ముంపు భూముల పరిహారానికి సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. ఈ క్రమంలో బాధితులను ఆసరాగా చేసుకొని రూ.3.08 కోట్లకుపైగా స్వాహా చేసినట్లు వెల్లడైంది. కోర్టులో విధులు నిర్వహించే ఓ అధికారి హస్తం ఇందులో ఉన్నట్లు తేలింది. క్లయిమైన చెక్కులను అధికారి తన భార్య ఖాతాలో బ్యాంక్ అధికారుల సహకారంతో జమ చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి పూర్తి ఆధారాలు సమర్పించినట్లు తెలిసింది. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ కావడంతో కోర్టు అధికారి, అతడి భార్యపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. కాగా ఈ వ్యవహారంలో న్యాయవాదులతోపాటు కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. కాగా ఈ తతంగాన్ని బయట పెట్టిన న్యాయాధికారిని కొందరు రాజకీయ నాయకులు, కోర్టు అధికారులు, న్యాయవాదులు బదిలీ చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. పోలీసులు లోతుగా విచారణ చేపట్టినట్లు తెలిసింది. టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్‌ను వివరాణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసిన విషయం వాస్తవమేనన్నారు.

విద్యతోపాటు పోలీస్ సేవలు తెలుసుకోవాలి

- ఎస్పీ శ్రీనివాసరావు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల/గద్వాల అర్బన్, అక్టోబర్ 22 : విద్యార్థులు విద్యతోపాటు పోలీస్, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందిస్తున్న సేవలను తెలుసుకొని వినియోగించుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన షీటీం, సైబర్‌క్రైం, మాదకద్రవ్యాల నివారణ, ఆయుధప్రదర్శన, డాగ్‌స్క్వాడ్ బాంబు డిస్పోసల్ టీం, ట్రాఫిక్ స్టాల్స్ సందర్శనకు వచ్చిన భోదిని జూనియర్ కళాశాల శాంతినగర్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మానవపాడ్ విద్యార్థులతో సందర్శనాంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఎస్పీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గతంలో సైబర్ నేరాలు, మహిళలపై ఈవ్‌టీజింగ్‌లు జరిగేవి కాదని, కాలానుగుణంగా నేర ప్రవృత్తి మారుతుందని, ప్రజలు వాటిపై అవగాహన పెంచుకొని జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలీస్‌శాఖ అందిస్తున్న షీటీం, భరోసా సఖీ సెంటర్ సేవలు తెలుసుకొని అత్యవసర సమయాల్లో డయల్ 100, షీటీం నెంబర్ 8712 670312కు కాల్ చేసి పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 హెల్ప్ నెంబర్‌కు 24 గంటల్లో సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్, కళాశాల అధ్యాపకులు, యాజమాన్యాలు గజేందర్, రవితేజ, సురేశ్ పాల్గొన్నారు.

క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేయాలి

క్లోరినేషన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూరు, అక్టోబర్ 22: క్లోరినేషన్ చేసిన తాగునీటినే ప్రజలకు సరఫరా చేయాలని ఎంపీడీవో సుజాత అన్నారు. మంగళవారం మండలంలోని పంచాయతీ వాటర్ సప్లయర్స్‌కు క్లోరినేషన్‌పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటిలో క్లోరినేషన్ శాతం తగ్గినా పంచాయతీల్లో ఎప్పటికప్పుడు పరీక్షించుకొని సరిచేసుకోవాలన్నారు. అదేవిధంగా అత్యవసర సమయాల్లో బావుల్లోని నీటిని సరఫరా చేయాల్సి వస్తే శుద్ధిచేసిన నీటిని మాత్రమే సరఫరా చేయాలన్నారు. ఈ సందర్భంగా క్లోరినేషన్‌పై మిషన్ భగీరథ ఏఈ రుక్మిందర్‌రెడ్డి, ఏఈఈ వినోద్‌కుమార్ వాటర్ సప్లయర్స్‌కు అవగాహన కల్పించారు. పది రోజులకోసారి ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు శుభ్రపర్చాలని సూచించారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి నివేదికలు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వాటర్ సప్లయర్స్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని ప్రభుత్వమెందుకు?

గద్వాల (అలంపూర్), అక్టోబర్ 22 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేని ప్రభుత్వాలెందుకని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న ప్రశ్నించారు. మంగళవారం మండలకేంద్రంలో సీపీఎం మండల నాయకులు నర్సింహ ఆధ్వర్యంలో ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈదన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందుకు మాయమాట లు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా దాటవేసి ప్రజలు, రైతులను మోసం చేస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రైతుభరోసా డబ్బులు చెల్లించడంతోపాటు అర్హులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని లేదంటే సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వెంకటస్వామి రైతులు మద్దిలేటి, శ్రీనివాసులు, సత్యరాజు, మహ్మద్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాను విడుదల చేయాలి

అయిజ, అక్టోబర్ 22 : రాష్ట్రంలోని రైతులందరికీ వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ పట్టణంలోని గాంధీచౌక్‌లో రైతులతో కలిసి ఆయన నిరసన తెలిపారు. లక్షలాది మంది రైతులకు వానకాలంలో రైతుభరోసా నిధులు విడుదల చేయకపోవడంతో పెట్టుబడులకు ఇబ్బందులు పడ్డారని, యాసంగి పంటల సాగుకైనా రైతు భరోసా వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు నర్సింహ, సీపీఎం టౌన్ కార్యదర్శి వెంకటస్వామి, రైతులు పాల్గొన్నారు.

ఆరోపణలు చేయడం సరికాదు

గద్వాలటౌన్, అక్టోబర్ 22 : చిన్నోనిపల్లి రిజర్వాయర్‌పై అవగాహన లేకుండా మాట్లాడడం సరైంది కాదని గట్టు మండల మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టూరిస్టు నాయకులుగా వచ్చి వెళ్తూ తాము నాయకులమని చెప్పుకుంటున్న వారు అర్థవంతంలేని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ లబ్ది కోసం చిన్నోనిపల్లి రైతులను వాడుకోవద్దని హితవు పలికారు. అభివృద్ధి చెందుతున్న గద్వాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే తగిన మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామన్‌గౌడ, భీమన్న పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డికి మాజీ మంత్రి పరామర్శ

జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

గద్వాల అర్బన్/గద్వాలరూరల్, అక్టోబర్ 22 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగం జైపాల్‌రెడ్డి తల్లి అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గద్వాల మండలం సంగాలలో జైపాల్‌రెడ్డి నివాసానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, బాసు హనుమంత్, మోనేశ్, బస్వరాజ్, రాము, గ్రామస్తులు ఉన్నారు.

కురుమన్న మృతితో పార్టీకి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కురుమన్న పార్థివ దేహం వద్ద నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆల

మదనాపురం, అక్టోబర్ 22 : కొత్తకోట మండలం పామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కే.కురుమన్న మంగళవారం హైదరాబాద్ అపోలో దవాఖానలో గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అపోలో దవాఖానకు చేరుకొని కురుమన్న పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమన్న ఆకస్మిక మృతి బాధ కలిగించిందన్నారు. పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

ప్రతిఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

ఎర్రవల్లి, అక్టోబర్ 22 : ప్రతిఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలని బెటాలియన్ డీఐజీ సిద్ధిఖి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 10వ బెటాలియన్‌లో పోలీస్ అమర వీరుల వారోత్సవాలలో భాగంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 22మంది బెటాలియన్ సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, అడిషనల్ కమాండెంట్లు సుబ్రమణ్యం, చౌహాన్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

వనపర్తిటౌన్, అక్టోబర్ 22 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి రజిని హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ పోక్సో చట్టం 2012, పిల్లల రక్షణ చట్టం, నేరం రుజువైతే గరిష్ఠంగా కఠిన కారాగార శిక్ష పది సంవత్సరాలతోపాటు జరిమానా ఉంటుందని పేర్క